ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 26-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ అధికార వ్యవస్థకు బలమైన పునాది వేశారని, దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన అద్వితీయ కృషి చేశారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు.
2. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన కొమురంభీమ్ ధైర్య సాహసాలను, ఆదివాసీల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండాను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.
3. 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆస్ట్రేలియా పర్యటలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలు కంపెనీల భారతీయ సీఈవోలకు పిలుపునిచ్చారు.
4. మొంత్త తుఫాను కారణంగా రేపటి నుండి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

---------------------

**సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా దివస్**

సర్దార్ పటేల్ భారతదేశ అధికార వ్యవస్థకు బలమైన పునాది వేశారని, దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన అద్వితీయ కృషి చేశారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 127వ సంచికలో ప్రధాని మాట్లాడుతూ.. సర్దార్ జయంతి అయిన ఈనెల 31వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే రన్ ఫర్ యూనిటీలో అందరూ పాల్గొనాలని

పిలుపునిచ్చారు. రన్ ఫర్ యూనిటీ ఐక్యతను బలోపేతం చేస్తుందని, దేశాన్ని ఏకం చేసిన ఆ గొప్ప వ్యక్తికి ఇదే నిజమైన నివాళి అని ప్రధానమంత్రి అన్నారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి సర్దార్**

గుజరాత్ ఏక్తా నగర్లోని ఐక్యతా విగ్రహం దగ్గర ప్రత్యేక వేడుకలు జరుగుతాయని, ఐక్యతా దినోత్సవ పెరేడ్ లో భారతీయ శునకాల సామర్థ్య ప్రదర్శన మరోసారి నిర్వహిస్తారని నరేంద్ర మోదీ చెప్పారు.

**కొమురంభీం - ఆదివాసీ గౌరవ దినోత్సవం**

ఆదివాసీ సమాజాల నుండి భగవాన్ బిర్సా ముండా, కొమురం భీమ్ వంటి గొప్ప వ్యక్తుల చరిత్రలు ప్రతి ఒక్కరూ చదవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన కొమురంభీమ్ ధైర్య సాహసాలను నరేంద్రమోదీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రజలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. 40 యేళ్లు మాత్రమే జీవించిన కొమురం భీం అసంఖ్యాక ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేశారని, నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో కొత్త శక్తిని నింపారని నరేంద్రమోదీ గుర్తు చేశారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి కొమురం భీం**

భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని వచ్చే నెల 15వ తేదీన మనం 'ఆదివాసీ గౌరవ దినోత్సవం' జరుపుకుంటున్నామని ప్రధానమంత్రి అన్నారు. అలాగే దేశ స్వాతంత్ర్యం కోసం, ఆదివాసీ సమాజ హక్కుల కోసం బిర్సాముండా చేసిన కృషి సాటిలేనిదని నరేంద్ర మోదీ చెప్పారు.

**మడ అడవులు**

సముద్ర పర్యావరణ వ్యవస్థలో మడ అడవులు కీలక భాగమని.. సునామీ, తుఫాను వంటి విపత్తు సమయాల్లో ఈ మడ అడవులు చాలా సహాయకారిగా ఉంటాయని నిరూపితమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. మడ అడవుల ప్రాముఖ్యతను అర్థం చేసుకున్న గుజరాత్ అటవీ శాఖ ఒక ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించిందని, అహ్మదాబాద్ సమీపంలోని ధోలేరాలో అటవీ శాఖ బృందాలు మడ అడవులను నాటడం ప్రారంభించాయన్నారు.

**వందేమాతరం 150 సంవత్సరం**

'వందేమాతరం' 150వ సంవత్సరాన్ని మనం చిరస్మరణీయంగా మార్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వచ్చేనెల 7వ తేదీన మనం 'వందేమాతరం' 150వ సంవత్సర వేడుకల్లోకి ప్రవేశించబోతున్నామని, దేశవ్యాప్తంగా ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు జరుగుతాయని, ప్రజలు తమ సూచనలను #వందేమాతరం150 అనే హ్యాష్ ట్యాగ్ తో తనకు పంపించాలని ప్రధానమంత్రి సూచించారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి వందేమాతరం**

**జీఎస్టీ పొదుపు పండుగ**

జిఎస్టి పొదుపు పండుగ విషయంలో ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని.. ఈసారి పండుగల సమయంలో మార్కెట్లలో స్వదేశీ వస్తువుల కొనుగోలులో గణనీయమైన పెరుగుదల కనిపించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

**సౌండ్ బైట్ - ఎంకెబి జీఎస్టీ**

**ఛత్ పూజ శుభాకాంక్షలు**

దేశం మొత్తం పండుగల ఆనందంలో ఉందని, ఇటీవలే దీపావళిని జరుపుకున్న ప్రజలు.. ఇప్పుడు ఛత్ పూజలో నిమగ్నమయ్యారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఛత్ ఉపవాసం ఉండే మహిళలు అంకితభావంతో, నిష్టతో ఈ పండుగకు సిద్ధమయ్యే విధానం నిజంగా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**NSD**

------------------------

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసార మవుతుంది

**DESK**

----------------------------

**MKB-కిషన్ రెడ్డి:**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరి ఆఫీసర్స్ కాలనీలో "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని బీజేపీ కార్యకర్తలు స్థానిక నాయకులతో కలసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ పై వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ... దేశ సంస్కృతీ సాంప్రదాయాలు, అనేక రకాల ప్రాంతాల గొప్పదనం గురించి తన మనసులోని భావాలను క్రమం తప్పకుండా పంచుకునే ఒకే ఒక్క ప్రధానమంత్రి ప్రపంచంలో మోదీ ఒక్కరే అని అన్నారు.

**MSL**

-------------------------

**శ్రీధర్ బాబు**

'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆస్ట్రేలియాలోని పలు కంపెనీల 'ఇండియన్' సీఈవోలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోవాలని కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా నిన్న సిడ్నీలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా – ఇండియా రిలేషన్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ కాంక్లేవ్ లో వారితో మంత్రి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో "తెలంగాణ" ముందు వరుసలో ఉందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలో పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన పాలన, సమర్థవంతమైన నాయకత్వం కారణంగా రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన గమ్యస్థానంగా మారిందన్నారు.

పీఎన్

----------------------

**గవర్నర్**

రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ ఈ మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. అచ్చంపేట నియోజకవర్గం కేంద్రంలో వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో 111 మంది చెంచు జంటలకు సామూహిక వివాహాలు జరిపిస్తారు.

పీటీసీ, నాగర్ కర్నూల్

---------------------

**వాతావరణం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రేపటి నుండి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా దక్షిణ, తూర్పు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, ఆదిలాబాద్, హైదరాబాద్, జనగాం, జయశంకర్ భూపాల పల్లి, కరీంనగర్ సహా 13 జిల్లాల్లో ఈరోజు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని తెలియజేసింది. ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

పీఎన్

---------------------